# కోరిక

తెలుగు అనువాదం – శింగిశెట్టి సంజీవరావు

ఒరియా మూలం: లక్ష్మీధర సాహు

కోరిక మనిషిలో ప్రబలమైన శక్తి. ఏ పని చేసినా ఏమి లభిస్తే దాంతో సంతుష్టులు కాక ఇంకా కావాలన్న ఆశా వాంఛ రెండింతలు, మూడింతలు, నాలుగింతలు చేస్తుంది కోరికని. ఏదో సాధించాలనే ముందుకు మున్ముందుకు సాగి పోయి ఆశా వైతరణీ నదిలో ఈదులాడి అలసిపోయిన వైనం తెలిసేందుకు ఎన్నో తార్కాణాలున్నాయి. లోతు నీళ్లలో ఈదటానికి మరి శక్తి చాలకపోతే మునక చావే గతి. ఆ సమయంలో ఏ దేవుడు స్మరణకి వస్తాడు? కావాలని ఆశా వైతరణిలో మునిగిపోవాలనుకుంటే ఆశారాళ్ల దేవుణ్ణి పిలిచి ప్రయోజనం లేదు. అదే దేవుడి కోసమని ఏదన్నా పొందాలని ఆశించివుంటే అతడే మనల్ని ఉద్ధరిస్తాడు. కోరిక, వాంఛ వుంటే ఒక ఎత్తు అయితే పుత్ర కళత్రం ధన మాన ప్రతిష్ఠలు మొదలైన కోరికలు మన వివేకాన్ని ఆదేశిస్తాయి.

ఒక శుభ్రమైన అద్దం గోడకి వ్రేలాడుతూ వుంటే దాంట్లో ప్రతిరోజా ముఖం అవలోకిస్తూ ధూళి ధూసరితమౌతున్న అద్దాన్ని పట్టించుకోకపోతే ముఖం నల్లగా మారిన అద్దంలో మసకగా కన్పించటం నిజం. ఇదేవిధంగా వివేకానికి అంటిన మలినాన్ని తొలగిస్తే అంతగా మన వ్యక్తిత్వం అందులో అందంగా ప్రస్ఫుటించి కానవస్తుంది.

మనిషి జీవితంలో ఆశ, వాంఛ, కోరికలు వుండనే వుంటాయి. మన కోరిక తీరాలని ఎన్నో ఉపాయాలు వెతుకుతాం. దేవ దేవీ పూజలు చేస్తాం. నైవేద్యం అర్పించుకుంటాం. కోరికతో హారతి పట్టే వాడు కామిత భక్తి గలవాడు. దేవుడు ఏ భక్తుణ్ణి నిరాశపర్చడనే అంటారు. ప్రతి మనిషికి ఏదోఒక ఇష్టదైవం వుండటం గమనిస్తాం. వారిని విశేషమైన శ్రద్ధా భక్తుల్తో కొలవడం జరుగుతుంది.

అయితే దేవీ దేవులు కూడా సామాన్యులు కారు. మన కోరికలు ఎంతవరకు సమంజసమైనవో తరాజులో వేసి ధర్మాధర్మాలు బేరీజి వేస్తారు. భక్తుడి కోరిక కలుషితమైంది కాక ఆశావాదిగా లోకకళ్యాణార్థం ఆకాక్షించిన వాడైతే కోరినది నెరవేరుతుందన్న వాదం వుంది.

సకామ ఉపాసనవల్ల మన వాంఛలో కోరికలూ తీరటం తటస్థిస్తుంది. కొన్ని సమయాల్లో అయితే ముక్తి మార్గం ఇదికాదు. క్షుద్ర దేవతలో ఐహికమైన కామితార్థాన్ని పూరిస్తే ముక్తి ప్రదాయి పరమేశ్వరుడొక్కడే. అతడే – "ఏకో బహునాం యో విదధాతి కామాన్"– అతడు ఒకడే అయి కూడా క్షుద్ర దేవతల్ని కోరిన కోరికల్నీ పూరించిన వాడు కాగలడు. అతడే కర్మ, కర్మ ఫల దాత అంతా అతడే.

అయితే మనం ఏ ఆశా వైతరణీ నదిలో తలమునకలై కోరికని నౌకగా చేసుకుని తరించాలని ప్రగాఢ వాంఛతో ఉన్నామో ఆ నావ మునిగిపోతుందే కాని తీరం చేరదు. ఇది ఖాయం.

అందువలన ఈ నదిలో ప్రవేశించిన అన్ని వేళల్లో సొంత వివేకమనే అద్దాన్ని నిర్మలంగా ఉంచి దాంట్లో మనం చూసుకుంటే ముఖాలు అందంగా తేజరిల్లుతాయి అనడంలో ఎంతో నిజం వుంది. ❋

జుట్టు రాలడం, చుండ్రు అనే సమస్యలు మీ దరిచేర కూడదనుకుంటే?

ప్రతి రోజు **అశ్విని** హోమియో హెయిర్ ఆయిల్ వాడండి




ఇప్పుడు మరింత శక్తి భరితం

- జుట్టు ఒత్తుగా, మృదువుగా, ఆరోగ్యంగా పెరిగేందుకు సహకరిస్తుంది.
- చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటాన్ని అరికడుతుంది.
- మాడు నొప్పిని తగ్గిస్తుంది.
- మెదడును చల్లబరిచేది.
- జిడ్డులేనిది.

స్వచ్ఛమైన కొబ్బరినూనెతో తయారి